بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 24.06.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కాలములో జరిగిన యమామ యుద్ధములో అనుచరుల గొప్ప త్యాగముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.06.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ అబూబకర్ (రజి) కాలములోని యుద్ధముల ప్రస్తావన జరుగుతుంది. ఏడవ యుద్ధము కొరకు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ బిన్ ఆస్‌ను పంపుతు హజ్రత్ అబూబకర్ (రజి) వారి కొరకు ఒక జెండా సిద్ధము చేసిరి. వారిని సిరియాలోని హంపతైన్ ప్రాంతమునకు పంపిరి. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ బిన్ ఆస్ పేరు ఖాలిద్ కాగా ఉపనామము అబూసయీద్ వుండెను. హజ్రత్ ఖాలిద్ ఇస్లాం ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిన వారిలో ఒకరు. వారు ఇస్లాం స్వీకరించిన సంఘటన ఇట్లు గలదు. తాను అగ్ని గుండము అంచున నిలిచి వున్నట్లు వారు స్వప్నములో చూసిరి. వారి తండ్రి వారిని ఆ అగ్ని గుండములో పడ వేయాలని ప్రయత్నిస్తుండెను. వారు స్వప్నములో ఇంకా ఇట్లు చూసిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అగ్ని గుండములో పడకుండా వారి నడుము పట్టుకొని వుండిరి. అప్పుడు భయపడి హజ్రత్ ఖాలిద్ నిద్ర లేచి, ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! ఇది సత్యమైన స్వప్నము. కావున హజ్రత్ ఖాలిద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఇట్లు వేడుకొనిరి. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఎటు వైపు పిలుస్తున్నారు? వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బదులిచ్చిరి. నేను దేవుని వైపు పిలుస్తున్నాను. అతడు ఒంటరి వాడు, అతనికి భాగస్వాములు వరు లేరు. ముహమ్మద్ అతని దాసుడు, అతని ప్రవక్త. వినలేని, చూడలేని, నష్టము కలిగించలేని, లాభము కలిగించలేని, తమను ఎవరు పూజిస్తున్నారు ఎవరు పూజించడం లేదో తెలియని విగ్రహములను పూజించుటను మీరు వదిలి పెట్టండి. అప్పుడు హజ్రత్ ఖాలిద్ ఇట్లు సమాధానమిచ్చిరి. అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని నేను సాక్ష్యమిస్తున్నాను. మీరు అల్లాహ్ ప్రవక్త అని నేను కూడ సాక్ష్యమిస్తున్నాను. ముస్లిములు ఎబిసీనియాకు ప్రస్థానము చేసినప్పుడు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ కూడ వారితో పాటు వెళ్లిరి. వారు ఖైబర్ యుద్ధములో పాల్గొనలేదు. కాని శత్రు సామాగ్రి నుండి వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భాగము అందించిరి. అనంతరం మక్కా విజయము, హునైన్,

తాయిఫ్, తబూక్ మొదలగు యుద్ధములన్నిటిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా వుండిరి. వారు బదర్ యుద్ధములో పాల్గొనలేక పోయినందున ఎంతో విచారము వ్యక్తపరచేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకొనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రజలకు ఒక్క ప్రస్థాన పుణ్యము లభించగా రెండు ప్రస్థానముల పుణ్యము నీకు లభించుట ఇష్టము లేదా!

మార్గభ్రష్టులను శిక్షించుటకు హజ్రత్ అబూబకర్ (రజి) జెండాలు సిద్ధము చేస్తున్నప్పుడు ఒక జెండా హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ కొరకు కూడ సిద్ధము చేసిరి. వారిని తైమా వైపు వెళ్లాలని ఆదేశిస్తు ఇట్లనిరి. తమ స్థలమును వదిలి పెట్టకుము, చుట్టు ప్రక్కల వారిని తమతో కలిసిపోవాలని ఆహ్వానించుము. మార్గభ్రష్టులు కాని వారిని మాత్రమే స్వీకరించుము. నా ఆదేశములు వచ్చునంత వరకు నీతో యుద్ధము మొదలు పట్టిన వారితో తప్ప మరెవరితో యుద్ధము చేయకుము. హజ్రత్ ఖాలిద్ తైమాలో విడిది చేసిరి. చుట్టు ప్రక్కల వున్న అనేక పక్షములు వచ్చి వారితో కలిసి పోయెను. రోములకు ముస్లిముల ఈ గొప్ప సైన్యము గురించి తెలిసిను. వారు తమ అధీనములో వున్న అరబ్బులతో సిరియా యుద్ధము కొరకు సైన్యములను పంపాలని అడిగిరి. రోముల సన్నాహాలు, అరబ్ తెగల ఆగమనము గురించి హజ్రత్ అబూబక్ర్ (రజి)కు హజ్రత్ ఖాలిద్ సమాచారము పంపిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లు వ్రాసిరి. నువ్వు ముందుకు వెళ్లుము ఏమాత్రం భయపడకుండా అల్లాహ్‌ను సహాయము అడుగుము. ఈ సమాధానము లభించగానే హజ్రత్ ఖాలిద్ శత్రువుల వైపు ముందుకు వెళ్లిరి. సమీపమునకు చేరుకోగానే శత్రువులు ఆందోళనకు గురై తమ ప్రాంతము వదిలి పారిపోయిరి. హజ్రత్ ఖాలిద్ శత్రువుల ప్రాంతమును ఆక్రమించుకొనిరి. హజ్రత్ ఖాలిద్ ఈ విజయము గురించి హజ్రత్ అబూబక్ర్ (రజి)కు సమాచారము పంపిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) హయాంలో మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా చేపట్టిన హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ ఈ కార్యక్రమముల గురించి చరిత్ర పుస్తకములలో ఇంత ప్రస్తావన మాత్రమే లభిస్తుంది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా హజ్రత్ తురైఫ బిన్ హాజిజ్ ఎనిమిదవ యుద్ధము సలిపిరి. హజ్రత్ తురైఫ బిన్ హాజిజ్ కొరకు హజ్రత్ అబూబక్ర్ (రజి) ఒక జెండా సిద్ధము చేసిరి. బనూ సులైమ్, బనూ హవాజిన్‌ను ఎదురించాలని వారిని ఆదేశించిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖలీఫా అయిన తర్వాత ఇస్లాంలో నిలకడగా వున్న సులైమ్ అరబ్బుల కొరకు వీరిని పాలకునిగా నియమించిరి. వీరు వినమ్రులు, ఉత్సాహము గల సేవకులు. వీరు చాలా ప్రభావ రీతిలో ఉపన్యాసములు చేసినందున బనూసులైమ్‌లోని చాలా అరబ్బులు వారితో కలిసిపోయిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూ బక్ర్ కథనము ప్రకారము బనూసులైమ్‌లోని ఒక వ్యక్తి ఫుజా హజ్రత్ అబూబక్ర్ వద్దకు వచ్చి ఇట్లనెను. నేను ముస్లింను, బార్గభ్రష్టులైన వారికి వ్యతిరేకంగా యుద్ధము చేయాలని నేను భావిస్తున్నాను. మీరు నాకు సవారీలు అందించి నాకు సహకరించండి. హజ్రత్ అబూబక్ర్ (రజి) అతనికి సవారీలు, ఆయుధములు అందించిరి. సాయుధులైన పది మంది ముస్లిములను కూడ అతనికి తోడుగా పంపిరి. ఫుజా తన తెగ వైపు బయలు దేరెను. మార్గములో మార్గభ్రష్టులైన అరబ్‌లను తనతో కలుపుకొనెను. అతని సైన్యము పెరిగిన తర్వాత మొదట అతడు తన ముస్లిం సహచరులను చంపి వేసి, వారి ధనము ను మొత్తం దోచుకొనెను. అనంతరం అతడు రక్తపాతానికి పాల్పడడం మొదలు పెట్టెను. ఒకసారి ఈ

తెగపై విరుచుకుపడగా మరొకసారి మరో తెగపై విరుచుకుపడేవాడు. ఈ విషయము హజ్రత్ అబూబక్ర్ (రజి) కు తెలియగా వారు హజ్రత్ తురైఫ బిన్ హాజిజ్‌కు ఇట్లు వ్రాసిరి. నువ్వు నీ వద్ద వున్న ముస్లిములను వెంటబెట్టుకొని అతణ్ణి హతమార్చుము లేదా అతణ్ణి బంధించి నా వద్దకు తీసుకొని రమ్ము. హజ్రత్ తురైఫ బిన్ హాజిజ్ అతణ్ణి ఎదురించుటకు బయలు దేరిరి. రెండు పక్షములు పరస్పరం యుద్ధము చేసెను. ఫుజాను హజ్రత్ తురైఫ బిన్ హాజిజ్ బంధించి హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్ద ప్రవేశపెట్టిరి. ఇతణ్ణి తీసుకొని వెళ్ళి బఖీలో దహనము చేయమని హజ్రత్ తురైఫ బిన్ హాజిజ్‌ను హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశించిరి. అతడు ముస్లిములతో ఇలాగే చేస్తున్నందున అతనితో ఇలా వ్యవహరించబడెను.

మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా హజ్రత్ అలా బిన్ హజ్రమీ తొమ్మిదవ యుద్ధము చేసిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఒక జెండా హజ్రత్ అలా బిన్ హజ్రమీకి ఇస్తూ బహ్రైన్ వెళ్ళాలని ఆదేశించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చక్రవర్తులకు ప్రచార ఉత్తరములు పంపినప్పుడు బహ్రైన్ పాలకుడైన మున్జిర్ బిన్ సావాకు ఉత్తరము అందించు బాధ్యత హజ్రత్ అలా బిన్ హజ్రమీకి అప్పగించబడెను. తర్వాత వారిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బహ్రైన్‌కు (ఆమిల్) పాలకునిగా నియమించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించనంత వరకు హజ్రత్ అలా బహ్రైన్‌కు పాలకునిగా వుండిరి. అనంతరం హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖిలాఫత్‌లో కూడ వారు ఇదే పదవిలో కొనసాగిరి.

బహ్రైన్ పరిస్థితుల గురించి ఇట్లు ప్రస్తావన గలదు. బహ్రైన్ హీరా రాజుల అధీనములో వుండెను. హీరా రాజులు ఈరాన్ చక్రవర్తులైన కిస్రా అధీనములో వుండిరి. బహ్రైన్ తీర, వ్యాపార నగరములలో సహ జనాభా వుండెను. బహ్రైన ప్రాంతము హిజర్ పారసీకులు, క్రైస్తవులు, యూదులు ఎంతో అయిష్టంగానే పన్ను చెల్లించుటకు ఒప్పుకొనిరి. బహరైన్‌లోని ఇతర నగరములు, పట్టణములు ఇస్లాంలో చేరలేదు. కనుక వీరు అవకాశము లభించినప్పుడల్లా తిరుగుబాటుకు పాల్పడేవారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అస్తమించిన తర్వాత అబ్దుల్ ఖైస్ తెగ స్థిరత్వముతో వుండెను. మార్గభ్రష్టత్వ వ్యాధి వారి వరకు చేరలేదు. ఇతర ఇరబ్బులు, అరబ్బేతరులు అందరు మదీనా అధికారమును అంతము చేయుటకు సంకల్పించిరి. ఈరాన్ ప్రభుత్వము వారిని ప్రోత్సహించెను. తిరుగుబాటు నాయకత్వము ఒక అరబ్ నాయకుడు మున్జిర్ బిన్ నూమాన్‌కు అప్పగించెను. మున్జిర్‌ను కిస్రా కిరీటము, వస్త్రముతో సత్కరించెను. వంద మంది అశ్వరోహణులను ఇచ్చెను. ఇంకా ఏడు వేల పాద సైనికులు, రోహణులను కూడ అందించెను. బక్ర్ బిన్ వాయిల్‌తో కలిసి బహ్రైన్ వెళ్లాలని ఆదేశించెను. అబ్దుల్ ఖైస్ తెగ ఇస్లాం వీడాలని మొట్టమొదట వారు ప్రయత్నించిరి. కాని ఇందులో వారు విఫలమైరి. కనుక శక్తి మాటున వారిని అధీనపరచుకోవాలని భావించిరి. అప్పుడు అబ్దుల్ ఖైస్ తెగల ప్రజలు తమ నాయకుడు హజ్రత్ జారూత్ బిన్ ముఅల్లి వద్దకు తమ మిత్రపక్షీయులు, బానిసలతో కలిసి నాలుగు వేల మందిగా హాజరైరి. బక్ర్ బిన్ వాయిల్ తమ తొమ్మిది వేల ఈరానీయులు, మూడు వేల అరబ్బులతో కలిసి వారి సమీపమునకు చేరిరి. అనంతరం ఇరుపక్షముల మధ్య తీవ్ర యుద్ధము జరిగెను. బక్ర్ బిన్ వాయిల్ తెగకు భారీ నష్టము వాటిల్లెను. వారు రెండవసారి భీకర యుద్ధము చేసిరి. ఈసారి అబ్దుల్ ఖైస్‌కు తీవ్ర నష్టము వాటిల్లెను. ఇలాగే వారు పరస్పరం ప్రతీకారము తీసుకొనసాగిరి. చాలా రోజుల

వరకు ఈ యుద్ధము కొనసాగినది. చాలా మంది హతమైనారు. చివరికి అబ్దుల్ ఖైస్ తెగ ప్రజలు బక్ర్ బిన్ వాయిల్‌తో శాంతికి మనవి చేసిరి. బక్ర్ బిన్ వాయిల్‌ను ఎదురించుటకు తమ వద్ద శక్తి లేదని అబ్దుల్ ఖైస్ తెగ వారు అర్థము చేసుకొనిరి. వారు ఓటమికి గురైరి. కనుక వారు హజజర్ ప్రాంతములోని జవాసీ నామము గల తమ కోటలో తల దాచుకొనిరి. బక్ర్ బిన్ వాయిల్ తమ ఈరానీయులతో కలిసి ముందుకు వెళ్లి వారి కోట వరకు చేరుకొని, వారిని చుట్టు ముట్టి, వారికి అన్నపానీయాలు అందకుండా నిలిపివేసిరి.

హజ్రత్ అబూబక్ర్‌కు అబ్దుల్ ఖైస్ పరిస్థితి తెలిసినప్పుడు వారికి చాలా బాధ కలిగినది. వారు హజ్రత్ అలా బిన్ హజ్రమీని పిలిపించి, వారికి సైన్య నాయకత్వము అప్పగించిరి. రెండు వేల ముహాజిర్లు, అన్సార్‌లను వారికి ఇస్తూ అబ్దుల్ ఖైస్ సహాయము కొరకు బయలు దేరాలని ఆదేశించిరి. మార్గములో కలిసిన తెగలను తమతో కలుపుకొని బక్ర్ బిన్ వాయిల్‌తో యుద్ధము చేయుటకు ప్రోత్సహించుము. ఎందుకనగా వరు ఈరానీయుల చక్రవర్తి కిస్రా నియిమించిన మున్జిర్ బిన్ నూమాన్‌తో కలిసి వచ్చారు. ఆ చక్రవర్తి అతనికి కిరీటం తొడిగించెను. అల్లాహ్ కాంతిని రూపుమాపుటకు సంకల్పించెను. అల్లాహ్ మిత్రులను హతమార్చెను. కావున మీరు **లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్** చదువుతు బయలు దేరండి. హజ్రత్ అబూబక్ర్ ఆదేశమును పాటించుటకు హజ్రత్ అలా బిన్ హజ్రమీ బయలు దేరిరి. మిగతా వివరములు తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |